క్లుప్తంగా

సీనియర్ సిటిజన్‌లకు అవగాహన

కనిగిరి రూరల్: ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో సీనియర్ సిటిజన్‌లకు అందిస్తున్న 25 శాతం రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పారాలీగల్ వలంటీర్ మంద్రు రమేష్ అన్నారు. 60 ఏళ్ల దాటిన వృద్ధులకు ఆర్టీసీలో 25శాతం సీనియర్ సిటీజన్‌కు ఇచ్చే టిక్కెట్ రాయితీ పై మంగళవారం అవగాహన కల్పించారు.

మహిళపై కేసు నమోదు

పామూరు: అక్రమంగా మద్యం 45 క్వార్టర్ బాటిళ్ల నిల్వ ఉంచిన మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపారు. బొట్ల గూడూరులో మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మంగళవారం తనిఖీలు నిర్వహించగా సుసీలమ్మ అనే మహిళ చెట్లలో ఉంచిన 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కనిగిరి రూరల్: నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని శివనగర్ కాలనీ, కాశిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.

25వ సారి రక్తదానం

కనిగిరి రూరల్: పట్టణానికి చెందిన గణిత ఉపాధ్యాయుడు శ్రీరాం మురళీ 25వ సారి రక్తదానం చేశాడు. పీసీపల్లి మండలం రామాపురానికి చెందిన ఊకట్ల ప్రణయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో స్థానిక హర్షిత ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో ఉపాధ్యాయుడు మురళి ఓ పాజిట్ రక్తాన్ని అందజేసి ఆదుకున్నాడు.

సెల్ టవర్ నిర్మాణం అడ్డగింత

కనిగిరి రూరల్: జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం వద్దంటూ శివనగర్ కాలనీవాసులు మంగళవారం ఆందోళన చేశారు. కాలనీలోని వెంకటేశ్వర థియేటర్ వెనుక వైపు టవర్ నిర్మించేందుకు యంత్రాలతో పనులు ప్రారంభించగా స్థానికులు అడ్డుకున్నారు. పేదలు నివసించే ప్రాంతంలో ఇళ్ల మధ్య టవర్‌లు నిర్మించడం వల్ల అనేక ఆరోగ్య నష్టాలు, సమస్యలు ఏర్పాడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్నా.. మరలా రావడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సాగు ఖర్చులు తగ్గించుకోండి

వెలిగండ్ల: సాగు ఖర్చులు తగ్గించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వీవీ శేషమ్మ అన్నారు. మండలంలోని గన్నవరం లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. సమన్వయకర్త ఎస్. రామ్మోహన్‌రావు, పశువైద్యాధికారి హనుమాన్ సాహెబ్, మండల వ్యవసాయాధికారి ఎన్. రంగాకృష్ణ వీఏఏ తేజశ్విని పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు శిక్షణ

పీసీ పల్లి: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే విధంగా వార్డు సభ్యులు, సర్పంచ్ కలిసికట్టుగా ముందుకు సాగాలని మండల పరిషత్ ఇన్‌చార్జ్ ఎంపీడీవో ప్రభాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వార్డు సభ్యులు, వైస్ సర్పంచులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మెడికల్ అధికారి దార్ల సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలు ఆశ వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు, ఏఎన్‌ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరిగా, డెంగీ వంటి వ్యాధులు సోకుండా ముందస్తు జాగ్రత్తలపై సలహాలు సూచలివ్వాలన్నారు.

157 బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో 157 పొగాకు సూర, ముక్క బేళ్లు కొనుగోలు చేశారు. వేలం కేంద్రం పరిధిలోని రైతులు 522 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 404 కొనుగోలు జరిగగా, 118 పొగాకు బేళ్ల తిరస్కరణ జరిగాయి.

దరఖాస్తుల ఆహ్వానం

మద్రిపూడి: మండలంలోని రావెళ్లవారిపాలెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంఈఓ ఈవీ రంగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సహాయ వంటమాస్టర్ 1, డే వాచ్‌ఉమెన్‌కు 1, స్వీపర్ 1 పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 15వ తేదీలోపు మద్రిపూడి మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాసుత్ అందజేయాలన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం తనిఖీ

కనిగిరి రూరల్: స్థానిక ఎక్సైజ్ కార్యాలయాన్ని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (మార్కాపురం) దాసరి బాలయ్య మంగళవారం సందర్శించారు. మద్యం నూతన పాలసీలో భాగంగా జరుగుతున్న మద్యం టెండర్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. కనిగిరి సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల్లో గల 19 షాపులకు 155 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎక్సైజ్ సీఐ ఆర్. విజయ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కనిపించని గ్రామ స్వరాజ్యం



వార్డు సచివాలయం



గ్రామ సచివాలయం

- సచివాలయాలు నిర్వీర్యం
- తెరుచుకోని వెబ్ సైట్లు
- అవస్థల్లో ప్రజలు

కనిగిరి రూరల్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను, వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి.. ఎంతో మందికి భరోసాగా.. అండగా నిలిచింది. కానీ నేటి ప్రభుత్వం వాటికి తూట్లు పొడుస్తోంది. ఇప్పటికే వలంటీర్ల వ్యవస్థను కుదేలు చేసిన కూటమి సర్కారు.. సచివాలయ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేస్తోంది. నాడు ప్రజలకు 545 సేవలు అందేవి. నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్నా.. రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఆరోగ్య శ్రీ కార్డుల వెబ్ సైట్లు ఓపెన్ కాలేదు. ఫలితంగా అనేక మంది దరఖాస్తు దారులు అవస్థలు పడుతున్నారు. అంతేగా ఇటీవల సచివాలయాల్లోని పని చేస్తున్న వెల్‌ఫేర్ అసిస్టెంట్లు కొందర్ని ఎక్సైజ్ కార్యాలయాలకు (డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా) మద్యం టెండర్ల ప్రక్రియ ఆన్‌లైన్ నమోదు కోసం తాత్కాలికంగా బదలాయింపులు చేసి పనులు చేయిస్తున్నట్లు తెలిసింది.

నాడు కళ కళ.. నేడు వెల వెల

సచివాలయాల్లో సేవలు అందక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఉద్యోగులు పనిలేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి. మండలాల్లో రెండు వేల జనాభా ఉన్న గ్రామాల్లో సుమారు రూ. 40 లక్షలు వెచ్చింది భవనాలు నిర్మించారు. నిన్నటి వరకు వివిధ సంక్షేమ పథకాల అమలుతో.. ప్రజల, లబ్ధిదారుల, దరఖాస్తు దారుల రాక పోకలతో కళ కళ లాడిన కార్యాలయాలు నేడు వెల వెల పోతున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో 105 సచివాలయాలుండగా, 974 మంది సచివాలయ ఉద్యోగులున్నారు.

నేడు సచివాలయ ఉద్యోగులే దిక్కు

నాడు కూటమి ప్రభుత్వ నేతలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సచివాలయ ఉద్యోగుల పట్ల వివక్షతతో అనేక విమర్శలు చేశారు. అవహేళనగా మాట్లాడారు. కానీ నేడు కూటమి సర్కారుకు పింఛన్ల పంపిణీకి సచివాలయ ఉద్యోగులే దిక్కుగా మారారు. అంతేగాక ఇటీవల కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్టిక్కర్లు అంటించే దగ్గర నుంచి.. ఇంటింటి ప్రచారం వరకు వీరినే ఉపయోగించి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికి వచ్చిన అబద్ధపు హామీలను రాష్ట్ర ప్రజలకు వాగ్దానాలు చేసి.. గద్దెనెక్కిన కూటమి సర్కారు.. సూపర్ సిక్స్‌ను తొంగలో తొక్కింది. అంతేగాక వాటి అమలు ప్రజలు ఎక్కడ నిలదీస్తారో.. ప్రశ్నిస్తారోనని.. లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చింది.

పట్టణం/మండలం పేరు	మున్సిపాలిటీ	గ్రామ పంచాయతీ	సచివాలయ ఉద్యోగులు
కనిగిరి మున్సిపాలిటీ	20 వార్డులు	12	120
కనిగిరి రూరల్ (మండలం)	25	20	195
పామూరు	25	19	158
సీఎస్‌పురం	23	15	122
హెచ్‌ఎం పాడు	23	14	124
వెలిగండ్ల	21	12	139
పీసీపల్లి	18	13	116

శరన్నవ రాత్రుల సందడి



కనిగిరి: నందనమారెళ్లలోని గుడిలో ప్రత్యేక పూజలు



పీసీపల్లి: ధనలక్ష్మి అవతారంలో పూజలందుకుంటున్న అమ్మవారు



పామూరులో భువనేశ్వరీదేవి అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఉత్సవమూర్తి

దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల్లో కొలువు తీరిన దేవతా మూర్తులకు విశిష్ట పూజలు జరిగాయి. పలు చోట్ల చండీ హోమం ,కల్యాణోత్సవాలు, సమస్రనామావళి తదితర పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

-సాక్షి, నెట్‌వర్క్



భైరవకోనలో గజలక్ష్మీదేవిగా త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు



పొన్నలూరు: నాగిరెడ్డిపాలెంలో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు



కొండపి: నేతివారిపాలెంలో ధనలక్ష్మి దేవిగా..



వల్లూరులో శ్రీ అన్నపూర్ణ దేవిగా దేవిగా వల్లూరమ్మ



సింగరాయకొండ: పాకల శివాలయంలో ప్రత్యేక అలంకరణలో పార్వతీదేవి



మైథిలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న యాదవ జేఏసీ నాయకులు

మైథిలి కుటుంబానికి న్యాయం చేయాలి

పొన్నలూరు: క్రీడా పోటీలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సన్నెబోయిన మైథిలి కుటుంబానికి విద్యాశాఖ అధికారులు న్యాయం చేయాలని జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం యాదవ జేఏసీ నాయకులు చెరుకూరు గ్రామానికి వెళ్లి మైథిలి కటుంబ సభ్యులను పరామర్శించారు. నిర్లక్ష్యం వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారులు, పాఠశాల పీఈటీపై చర్యలు తీసుకోవాలన్నారు. సంఘటన జరిగి వారం రోజులు అవుతున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. మైథిలి మృతిపై కలెక్టర్, ఎస్పీ స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తగు న్యాయం చేయాలని కోరారు. పరామర్శించిన వారిలో యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు కందుకూరు మాధవ, తదితరులున్నారు.

రాష్ట్రంలో మాలలకు తీరని అన్యాయం



మాట్లాడుతున్న బాల గురవయ్య

కనిగిరి రూరల్: రాష్ట్రంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతోందని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలేటి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం రాత్రి మాలల చైతన్య సభ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా రాబోయే తరాలకు రిజర్వేషన్ రద్దు చేసే క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. చదలవాడ బాలగురవయ్య, శాంత రాజు, యరజాల బాల నారాయణ, పాపాబత్తిన నాగేశ్వరరావు, మల్లికార్జున, మురహరి వెంకటేశ్వర్లు, కొటికల బాల బాదుర్ల, రమణ, దమ్ము శ్రీనివాసులు, పరశురాం, సుభాష్ జి. మధు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం నిర్మాణానికి భూమి పూజ



శీలంవారిపల్లెలో ఏటీఎం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): నూతన ఏటీఎంకు కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్‌లు విశ్వనారాయణ షిండే, సంజయ్‌కుమార్ పసయత్, విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారధి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. దీనిని మండలంలోని శీలంవారిపల్లె కదిరిబాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, మేనేజర్ విజయలక్ష్మి, కళాశాల ఇంజినీర్ శ్రీనివాసులు, టి.బాబు, ఇరగని మాధవరావు, జమకాల మాధవ, కొట్టే శ్రీను, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బండారు బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం



పొన్నలూరు: స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్సై అనుక్



కొండపి : స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్సై ప్రేమ్ కుమార్

పొన్నలూరు: మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన పాటకరి వెంకటేశ్వర్లు అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తుండగా ముత్తరాసుపాలెం అడ్డరోడ్డు వద్ద పొన్నలూరు పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. అక్రమంగా మద్యం తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకుని 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన వ్యక్తిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై కె. అనుక్ తెలిపారు.

కొండపి (సింగరాయకొండ): అక్రమంగా మద్యం తరలిస్తున వ్యక్తిని అదుపులోకి తీసుకొని మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. కొండపి గ్రామానికి చెందిన కె. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తున్నారని సమచారం అందడంతో వెంటనే తన సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 10 క్వార్టర్ సీసాలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

కనిగిరి రూరల్: మొబైల్ బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తిని మంగళవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. స్థానిక డీపో సమీపంలో బైక్ పై మద్యం బాటిళ్లను పెట్టుకుని విక్రయిస్తున్న చింతపాలెంకు చెందిన బెల్టుషాపు నిర్వాహకుడిని పోలీసులు పట్టుకుని అతని వద్ద నుంచి 24 క్వార్టర్ బాటిళ్ల, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

సిబ్బందికి ఘన సన్మానం

హనుమంతునిపాడు: మండల ఎంపీడీఓ కార్యాలయం నుంచి బదిలీపై వెళ్లిన సిబ్బందిని ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యాలయ ఏఓ జీవీ కృష్ణరావు, సీనియర్ అసిస్టెంట్ పి. మధుసూదన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎస్. రఘురాములు వివిధ మండలాలకు బదీలీపై వెళ్లారు. అనంతరం నూతనంగా వచ్చిన ఎంపీడీఓని ఎం.రంగసుబ్బరాయుడుని, బదిలీపై వెళ్లిన సిబ్బందిని సన్మానించారు. వైఎస్సార్ పార్టీనాయకులు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కేంద్ర గ్రామ సర్పంచ్ కత్తి రాజరావు, వైఎస్సార్ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, వైఎస్సార్ పార్టీ మాజీ రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, సర్పంచ్‌లు కూటాగండ్ల సర్పంచ్ గాలం రామక్రిష్ణ, దాసరిపల్లి, ముప్పాళ్లపాడు, మహమ్మందాపురం, వాలిచర్ల సర్పంచ్‌లు భవనం క్రిష్టారెడ్డి, పి.శ్రీనివాసులరెడ్డి, కొటికల లింగపూజ, వేశపోగు గురుప్రసాదు, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, రుద్రపాటి రాజు, మరియ బాబు, ఇట్టెం క్రిష్ణ, కోటయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివరాయునిపేట విద్యార్థికి గ్రీన్‌బెల్ట్



ఇపాపారను మెడల్, ప్రశంస పత్రాలతో సత్కరిస్తున్న దృశ్యం

మద్రిపూడి: మండలానికి చెందిన టి.ఇపాపార గుంటూరు లయోలా పబ్లిక్‌స్కూల్లో 6 వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 7 న చెన్నైలో ఆల్ ఇండియా మవాటా కా షిటో రాయ్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జాతీయస్థాయిలో గ్రీన్‌బెల్ట్‌ను సాధించాడు. యూనిట్ చీఫ్ కలైవలై, జె. విద్యాదర్‌ల చేతుల మీదుగా మెడల్, ప్రసంశపత్రంతో పాటూ కప్‌ను అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పొన్నలూరు: గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణ–పారిశుద్ధ్యంపై ఇంటింట ప్రచారం నిర్వహించాలని పీహెచ్‌సీ డాక్టర్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి గ్రామాల్లో చేపట్టాల్సిన ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళి



జయరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కొండపి ఎస్‌ఐ ప్రేమ్ కుమార్

కొండపి (సింగరాయకొండ): మండలంలోని పెరిదేపి గ్రామానికి చెందిన జయరావు టంగుటూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఒంగోలు వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కొండపి ఎస్ఐ మంగళవారం జయరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో కొండపి ఏఎస్ఐ అంకారావు, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలంలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజినీర్ కుంచాలకోటయ్య తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

విత్తన శుద్ధి చేయాలి

సింగరాయకొండ: వరి, మినుము సాగు రైతులు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలని వ్యవసాయశాఖ ఏడీఏ ఇ. నిర్మలకుమారి అన్నారు. మూలగుంటపాడు, కనుమళ్ల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. భవాని, సత్యసాయి, సాజిద్, వేణు, శ్రీనివాసులు, సురేంద్ర, మనోజ్ పాల్గొన్నారు.

మద్రిపూడి: మండలంలోని ధర్మవరం, వెంకటకృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పలు రకాల పంటలను పరిశీలించారు. కె. స్టెఫీన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని యూనిట్ ఇన్‌చార్జ్ రంజిత్ అన్నారు. మండలంలోని కట్టవారిపాలెంలో మంగళవారం దశపర్ణి కషాయం తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. మాధవ, మాలకొండయ్య, గౌతమి పాల్గొన్నారు.

టంగుటూరు: విత్తన శుద్ధితో చీడ, పీడలకు పంటలు దూరమవుతాయని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. వల్లూరు, సూరారెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు విజయ మాధవి, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కనిగిరి రూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయలైన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. మండలంలోని సుల్తాన్ పురం మలుపు సమీపంలో ద్విచక్ర వాహనం వెనుక నుంచి వస్తున్న నిమ్మకాల లోడు బొలేరో వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న వలి, వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఎస్సై టి. శ్రీరాం దర్యాప్తు జరుపుతున్నారు.